అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు

ముదినేపల్లి రూరల్: పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. ముదినేపల్లి శివారు అన్నవరంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలను ఆరా తీసి లబ్ధి చేకూరిన వివరాలను తెలియజేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా పార్టీలతో సంబంధం లేకుండా అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికి పారదర్శకంగా సంక్షేమ పథకాలను వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అందిస్తోందన్నారు.
టీడీపీ పాలనలో జన్మభూమి కమిటీలు ప్రభుత్వ పథకాలను పక్కదారి పట్టించి అవినీతికి పాల్పడ్డాయని ఎమ్మెల్యే డీఎన్నార్ విమర్శించారు. ఏ వర్గానికి నష్టం వాటిల్లకుండా ప్రభుత్వ పథకాల ద్వారా అన్నీ వర్గాలకు సమన్యాయం జరిగేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నట్లు చెప్పారు. జగనన్న కాలనీల్లో అన్నిరకాల మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశ్వరమ్మ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మ, ఎంపీటీసీ సభ్యులు మరీదు నాగయ్య, జంపన కోటయ్య, కోటే ప్రవీణ్, వైస్ ఎంపీపీలు రాచూరి రాధా, చొప్పర్ల సునీత, వైఎస్సార్ సీపీ మండలశాఖ అధ్యక్షుడు మోత్రు ఏసుబాబు, నాయకులు నిమ్మగడ్డ భిక్షాలు, బొర్రా శేషుబాబు, ఈడే వెంకటేశ్వరరావు, కోమటి విష్ణువర్ధన్, మర్రివాడ వీరారెడ్డి, జాస్తి రాజేంద్రప్రసాద్, నర్రా వెంకటేశ్వరరావు, బేతపూడి వెంకటరమణ, శొంఠి నాగరాజు, లేళ్ల ఆంజనేయులు, ముంగర గోపాలకృష్ణ, బలే నాగరాజు, బోయిన రామరాజు, షేక్ అల్లాభక్షు, సోమా సత్యనారాయణ, శీలం రామకృష్ణ, సుధాబత్తుల వెంకటరమణ, వీరమల్లు కొండలరావు, పాము రవికుమార్, కొల్లి నాని, పేర్ని పృథ్వీ, తహసీల్దార్ కె.శ్రీనివాస్, ఎంపీడీఓ పి.మల్లీశ్వరి పాల్గొన్నారు.



ముదినేపల్లిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

క్లుప్తంగా

దేశ భద్రతే యువతకు ప్రాధాన్యం కావాలి

గుడివాడటౌన్: ఎంతోమంది యోధులు ప్రాణత్యాగం చేసి సంపాదించిన స్వాతంత్య్ర భారత దేశ క్షేమం కోసం యువత అన్ని వేళలా సిద్ధంగా ఉండాలని ఎన్‌సీసీ 16వ ఆంధ్రా బెటాలియన్ కాకినాడ హెడ్ క్వార్టర్ గ్రూప్ కమాండర్ కల్నల్ ఏకే రిషి అన్నారు. స్థానిక ఏఎన్నార్ కళాశాలలో నిర్వహిస్తున్న ఎన్‌సీసీ శిక్షణ శిబిరాలను ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ శిబిరంలో మొత్తం 299 మంది పాఠశాలల క్యాడెట్స్, ఆరుగురు ఏఎన్‌ఓలు పాల్గొన్నారన్నారు. మొత్తం 8 రోజులు ఈ శిక్షణ కొనసాగుతుందని ప్రత్యేకించి రైఫిల్ షూటింగ్, ఫెన్సింగ్ క్రాసింగ్ ఇతర సురక్షిత అంశాలపై ఇక్కడ శిక్షణ ఉంటుందన్నారు. క్యాంప్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ సన్‌సర్‌సింగ్, ఏఓ లెఫ్టినెంట్ కల్నల్ సమీర్‌కుమార్, కళాశాల కార్యదర్శి కేపీస్ అప్పారావు, ప్రిన్సిపాల్ పీజేఎస్ కుమార్ పాల్గొన్నారు.

పీఎం జీవనజ్యోతి బీమాతో మేలు

గుడ్లవల్లేరు: ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా పథకం ద్వారా ప్రజలకు మేలు చేకూరుతుందని కెనరా బ్యాంక్ అంగలూరు మేనేజర్ కె.వి జయ్‌కుమార్ అన్నారు. ఇటీవల మృతి చెందిన గంటా వెంకట మహాలక్ష్మి కుటుంబానికి మంగళవారం పీఎం జీవనజ్యోతి బీమా పథకం ద్వారా రూ.2 లక్షల డీడీని అందించారు. ఖాతాదారుల వయసు ప్రాతిపదికన ఈ బీమా లభిస్తుందని చెప్పారు. బ్యాంకు ఉద్యోగ సంఘ నాయకుడు సీహెచ్ అభయాంజనేయ స్వామి, ఉద్యోగులు పి.నాగలక్ష్మి, పామర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

గుర్తు తెలియని వృద్ధుడి మృతి

గుడ్లవల్లేరు(గుడివాడ): గుర్తు తెలియని వృద్ధుడు మచిలీపట్నంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎస్‌ఐ వి.ఏసేబు చెప్పిన వివరాల మేరకు సుమారు 75 ఏళ్ల వృద్ధుడు ఈ నెల 20వ తేదీన మండలంలోని వడ్లమన్నాడు నుంచి మచిలీపట్నం ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి అనారోగ్యంతో బాధ పడుతూ చికిత్స నిమిత్తం చేరాడు. సోమవారం రాత్రి చికిత్స పొందుతూ మృతి చెందాడు. నలుపు రంగులో ఉన్న ఆ మృతదేహం నలుపు రంగులో ఉండి తెల్లని షర్టుతో పాటు లుంగీతో ఉన్నట్లు మంగళవారం పేర్కొన్నారు.



వృద్ధుడు (ఫైల్)

వైభవంగా ఆలయ వార్షికోత్సవాలు

గుడ్లవల్లేరు: కౌతవరం శ్రీ షిరిడీ సాయి మందిర 16వ వార్షికోత్సవాన్ని మంగళవారం వైభవంగా నిర్వహించారు. విశేష పూజలు చేపట్టారు. 3 వేల మంది భక్తులకు గ్రామస్తుల సహకారంతో అన్నసమారాధన నిర్వహించారు. మందిర అభివృద్ధి చైర్మన్ కానూరి బాలకృష్ణమోహన్(బాలు), మందిర నిర్వాహకులు వడ్లమూడి శైలజ, బొబ్బా ఝాన్సీలక్ష్మి, వడ్లమూడి పద్మజ, పడమటి సుజాత, వడ్లమూడి సీతారావమ్మ, తూము ప్రమీలారాణి, చాపరాల విజయలక్ష్మి, కళ్లేపల్లి సుధారాణి, కొల్లి నాంజీ, వడ్లమూడి రవీంద్రబాబు పాల్గొన్నారు.

శ్రీవల్మీకేశ్వరీ అమ్మవారి ఆలయ వార్షికోత్సవం

పామర్రు: స్థానిక శ్రీ వల్మీకేశ్వరీ అమ్మవారి ఆలయ 19వ వార్షికోత్సవాన్ని త్రయాహ్నిక దీక్షతో మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయంలో బొమ్మారెడ్డి రామకృష్ణారెడ్డి, సుశీల దంపతులు పీటలపై కూర్చుని కార్యక్రమాలను నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకుడు భార్గవ, భక్తులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పోస్టులకు నేడు ఇంటర్వ్యూలు

గుడివాడరూరల్: గుడివాడ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఉన్న అంగన్‌వాడీ సహాయకుల పోస్టుల భర్తీకి స్థానిక ఆర్డీఓ కార్యాలయం వద్ద బుధవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి ఇంటర్వ్యూలు జరుగుతాయని ఐసీడీఎస్ సీడీపీఓ విజయ ఫ్లోరెన్స్ తెలిపారు. అర్బన్ పరిధిలోని ఆరు పోస్టులు, గుడివాడ రూరల్ మండలంలో ఒకటి, నందివాడ మండలంలో ఒక సహాయక పోస్టులను భర్తీ చేస్తామన్నారు.

రామాలయం నిర్మాణానికి రోటరీ విరాళం

తోట్లవల్లూరు: తోట్లవల్లూరు లైన్‌బజారులో నూతనంగా నిర్మిస్తున్న రామాలయ నిర్మాణానికి ఉయ్యూరు రోటరీక్లబ్ విరాళం అందజేసింది. క్లబ్ అధ్యక్షుడు సీహెచ్‌టీ వెంకటేశ్వరరావు ఆలయ నిర్మాణ ప్రతినిధులకు మంగళవారం రూ.20 వేల చెక్కును అందజేశారు. కేసీపీ జీఎం వీవీ పున్నారావు, డీజీఎం ఆర్.సూర్యారావు, మేనేజర్ రామచంద్రరావు, రోటరీ కార్యదర్శి నాగసుబ్రహ్మణ్యం, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కెరీర్ గైడెన్స్‌పై అవగాహన

గుడ్లవల్లేరు: పదో తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ ఇవ్వటంలో విశ్రాంత ఉపాధ్యాయుడు జి.సుభాష్ చంద్రబోస్ దిట్ట అని ఏఏఎన్ఎం అండ్ వీవీఆర్ఎస్ఆర్ హైస్కూల్ డైరెక్టర్ నారాయణం శ్రీనివాసమూర్తి అన్నారు. మంగళవారం స్థానిక హైస్కూల్లో లయన్స్ ఆధ్వర్యంలో చంద్రబోస్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆ క్లబ్ అధ్యక్షుడు సింగంశెట్టి ఆదినారాయణ, హెచ్ఎం మురళీకృష్ణ పాల్గొన్నారు.

మట్టి ఖర్చులకు నగదు అందజేత

భట్లపెనుమర్రు(మొవ్వ): కూచిపూడి పీఏసీఎస్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్న దొప్పలపూడి పాప ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో మట్టి ఖర్చుల నిమిత్తం వారి కుటుంబానికి రూ.10 వేల నగదును మంగళవారం అందజేశారు. ఎంపీపీ కొండేటి ఇందిర, సొసైటీ చైర్మన్ కైల శ్రీవల్లిల చేతుల మీదగా సొసైటీ నిధుల నుంచి నగదు అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కొండేటి చందు, కైల రమేష్ బాబు, సొసైటీ సీఈఓ కట్ల రమణ, దోనే రాజేష్ పాల్గొన్నారు.

మహిళ మెడలో గొలుసు చోరీ

కూచిపూడి(మొవ్వ): ద్విచక్ర వాహనంపై భర్తతో వెళుతున్న మహిళ మెడలోని బంగారు గొలుసు దోచుకున్న ఘటన మొవ్వ మండలం యద్దనపూడి ఏరియాలో చోటు చేసుకుంది. కూచిపూడి పోలీసులు తెలిపిన వివరాల మేరకు మొవ్వ మండలం బార్లపూడి గ్రామానికి చెందిన గోవాడ రాము, అతని భార్య హరీషలు ఉంగ్రపూడి ఆంజనేయ స్వామి గుడికి వెళ్లి ద్విచక్ర వాహనంపై వస్తుండగా ఉదయం 11గంటలకు చోరీ జరిగిందని తెలిపారు. 25 ఏళ్ల వయస్సు కలిగిన ఇద్దరు యువకులు యద్దనపూడి పరిధిలోని నిడుమోలు–కూచిపూడి రహదారిపై డ్రాపు వద్ద ద్విచక్రవాహనంపై వెనుక నుంచి వచ్చి హరీష మెడలోని రూ.లక్ష విలువైన రెండు కాసుల బంగారు నానుతాడు లాక్కుని ఉడాయించారని వెల్లడించారు. ఈ మేరకు బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ సందీప్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు.

27 నుంచి ఎస్ఎఫ్ఐ మహాసభలు

గుడివాడటౌన్: స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్ఎఫ్ఐ) 49వ మహాసభలు ఈనెల 27, 28 తేదీల్లో కేటీఆర్ మహిళా కళాశాలలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి పి.పవన్‌కుమార్ కోరారు. స్థానిక ఏఎన్నార్ కళాశాల ప్రాంగణంలో మంగళవారం మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. జిల్లా ఉపాధ్యక్షుడు సమరం, కమిటీ సభ్యులు కళ్యాణ్, మహేష్ పాల్గొన్నారు.

నేడు విగ్రహాల ప్రతిష్ఠ

గుడివాడటౌన్: స్థానిక బైపాస్ రోడ్డులో వేం చేసి ఉన్న శ్రీ ఉమా నాగలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో నూతన విగ్రహ ప్రతిష్ఠ జరగనున్నట్లు దేవస్థానం ధర్మకర్త గంటా రామస్వామి మంగళవారం విలేకరులకు తెలిపారు. బుధవారం ఉదయం 9 గంటల నుంచి విశేష పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు.

26 నుంచి ప్లాస్టిక్ ఫ్లెక్సీ బ్యానర్లు పూర్తిగా నిషేధం

గుడివాడటౌన్: గుడివాడ పురపాలక సంఘ పరిధిలో ప్లాస్టిక్ ఫ్లెక్సీ బ్యానర్ల నిషేధం ఈ నెల 26వ తేదీ నుంచి అమలవుతున్న దృష్ట్యా వాటి తయారీదారులు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ కోరారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని ఆయన చాంబర్‌లో పట్టణంలోని బ్యానర్ ప్రింటింగ్ షాపుల యజమానులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్లాస్టిక్ ఫ్లెక్సీ బ్యానర్ల నిషేధం ప్రకటించిన అనంతరం వ్యాపారులకు చాలా సమయం కేటాయించిందన్నారు. తక్షణమే ప్రింటింగ్ నిలుపుదల చేయాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించి సహకరించాలని కోరారు. అసిస్టెంట్ కమిషనర్ రంగారావు, టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్ నాగేంద్రప్రసాద్, ఫ్లెక్సీ ప్రింటింగ్ షాపుల యజమానులు పాల్గొన్నారు.

రూ.1.35 కోట్లతో నాడు - నేడు పనులకు భూమి పూజ

గుడ్లవల్లేరు: కౌతవరం జెడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో నాడు–నేడు కింద రూ.35 లక్షల నిధులతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి మంగళవారం భూమిపూజ నిర్వహించారు. రూ.కోటి నిధులతో ఫ్లోరింగ్, విద్యుదీకరణ, డైనింగ్ హాల్ నిర్మాణాలను నిర్వహిస్తున్నట్లు పీఏసీఎస్ అధ్యక్షుడు వడ్లమూడి చిన్ని తెలిపారు. కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ఇంగ్లిషు మీడియంలో విద్యను అందించటం వలన తమ హైస్కూల్లో ముగ్గురు విద్యార్థునులకు ఐఐఐటీలో సీట్లు సాధించారని హెచ్ఎం పద్మావతి అన్నారు. నిధులు కేటాయించిన ఎమ్మెల్యే కొడాలి నానికి తమ విద్యార్థులు, తల్లిదండ్రుల తరపున హెచ్ఎం కృతజ్ఞతలు తెలిపారు. ఈఈ సోమేశ్వరరావు, ఏఈ వెంకటరెడ్డి, టీచర్లు పాల్గొన్నారు.

తాండ్ర పాపారాయుడుకు ఘన నివాళి

గుడివాడటౌన్: స్థానిక నీలామహల్ రోడ్డులోని తాండ్ర పాపారాయుడు విగ్రహం వద్ద గుడివాడ వెలమ సంఘం నాయకులు బొబ్బిలి యుద్ధం ప్రారంభించిన తేదీని పురస్కరించుకుని పాపారాయుడు విగ్రహానికి నివాళులర్పించారు. తెలుగు వారి పౌరుషానికి, ప్రతాపానికి పాపారాయుడు నిదర్శనం కాగా యుద్ధ చరిత్రల్లో బొబ్బిలి యుద్ధానికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. నాటి బొబ్బిలి వీరుల పౌరుషానికి ప్రతీకగా కోడిపందేలు ప్రారంభించారని ఇప్పటికీ కొనసాగుతున్నాయంటే ఆ యుద్ధం ప్రతిష్ఠ ఎంత గొప్పదో తెలుస్తోందని చెప్పారు. కోడిపందేలు నిర్వహించారు. గోర్జి సత్యనారాయణ, మూడెడ్ల ఉమ, బి.మధు, వి.శ్రీనివాసరావు, నూకల సత్యనారాయణ, సీహెచ్ శేషు, రెడ్డి షణ్ముగం పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

గుడివాడరూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోందని ఎంపీపీ గద్దే పుష్పరాణి అన్నారు. లింగవరం ఎంపీయూపీ పాఠశాలను ఎంపీడీఓ వెంకటరమణతో కలిసి ఎంపీపీ మంగళవారం పరిశీలించారు. పాఠశాల రికార్డులను పరిశీలించి విద్యార్థుల హాజరును పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న భోజన వసతిపై స్వయంగా విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నారు. నాడు–నేడు ద్వారా పాఠశాలల్లో సకల సౌకర్యాలను కల్పిస్తున్నామని చెప్పారు. విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో బోధనను ప్రాథమిక దశలోనే తీసుకువచ్చి కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభివృద్ధి చేశారన్నారు. ఉపాధ్యాయులు సైతం బాధ్యతగా వ్యవహరించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు, సచివాలయ ఉద్యోగులు, ఎంఆర్‌పీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

జీఓ నంబర్ 1పై విమర్శలు తగవు


గుడివాడటౌన్: ప్రజల సంక్షేమాన్ని వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన జీఓ నంబర్ 1 పై ప్రతిపక్షాలు రాద్ధాంతం చేయడం సరైన విధానం కాదని వైఎస్సార్ సీపీ కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి ఎంవీ నారాయణరెడ్డి విమర్శించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రతిపక్షాలను ఎదగనీయకుండా ప్రభుత్వం ఈ జీఓను తెచ్చిందంటూ రాజకీయ పార్టీలు విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ చట్టం అన్ని రాజకీయ పార్టీలకు వర్తిస్తుందని దీనిని విమర్శించే నాయకులు జీఓను మరొక్కసారి క్షుణ్ణంగా పరిశీలిస్తే అర్థమవుతుందని చెప్పారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలు ప్రభుత్వంపై విమర్శలు చేయడం మానుకుని వారు ప్రజలకు ఏమిచేస్తారనేది తెలియచేస్తే మంచిదని హితవు పలికారు.

కంటి చూపుతో మరొకరికి జీవితం

పామర్రు: గ్రామానికి చెందిన చిన్ని రామచంద్రరావు సతీమణి చిన్ని కాశీ అన్నపూర్ణకుమారి(68) మంగళవారం మృతి చెందారు. ఆమె నేత్రాలను కుటుంబ సభ్యులు ఎల్వీ ప్రసాద్ కంటి వైద్యశాలకు దానం చేశారు. కుటుంబ సభ్యులు, అత్కూరు రాంబాబు సహకారంతో ఐ బ్యాంక్ వారు మృతురాలి కళ్ల నుంచి రెటీనాలను సేకరించారు. కంటి చూపుతో మరొకరికి జీవితం ఇవ్వవచ్చని చెప్పారు. వాసవీ క్లబ్ అధ్యక్షుడు చిన్నం ఆదినారాయణ, కార్యదర్శి పిచ్చేశ్వరరావు, కోశాధికారి వీర జనార్దనరావు, మాజీ అధ్యక్షుడు మండా కమలాకరనాథ్ పాల్గొన్నారు.



కాశీ అన్నపూర్ణ కుమారి(ఫైల్)







ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం


తాడంకి హైస్కూల్‌లో మాట్లాడుతున్న ఉయ్యూరు సీడీపీఓ ఆరుద్ర

పామర్రు: స్థానిక జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాలలో జాతీయ బాలికా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు ఎస్.విజయకుమారి, వై.పుణ్యవతి కిశోర బాలికలకు బాలల హక్కులు, వాటి పరిరక్షణ, బాల్య వివాహాలు, లింగ వివక్షత, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సమతుల పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, కిషోర బాలికలు పాల్గొన్నారు. పమిడిముక్కల మండలం తాడంకి గ్రామంలోని జెడ్పీ హైస్కూల్‌లో కిశోర బాలికలకు బాలికా దినోత్సవంపై ఉయ్యూరు ఐసీడీఎస్ సీడీపీఓ ఎన్.ఆరుద్ర అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు ఎస్.స్వరూపరాణి, గ్రేడ్-1 సూపర్‌వైజర్లు ఉషా సుజాత, కళ్యాణి, సత్యశ్రీ, ఝాన్సీ, అంగన్‌వాడీ వర్కర్లు, ఏఎన్‌ఎంలు, ఎంఎల్‌హెచ్‌ఓలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

తోట్లవల్లూరు: ఆడపిల్లల సంరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాయని అంగన్‌వాడీ కార్యకర్తలు తెలిపారు. బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా తోట్లవల్లూరులో ఐసీడీఎస్ ఆధ్వర్యాన కిశోర బాలికలతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యకర్తలు కోకిలా రాణి, మల్లీశ్వరి, విజయలక్ష్మి, భాగ్యం, సలోమి, రాణి, శివలీల, శిరీష పాల్గొన్నారు.

పెదపారుపూడి: మండల కేంద్రమైన పెదపారుపూడి హైస్కూల్ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మసిముక్కు శివనాగమణి మాట్లాడుతూ.. సమాజంలో లింగ వివక్షత లేకుండా అందరిని సమానంగా చూడాలన్నారు. వెంట్రప్రగడ హైస్కూల్‌లో బాలిక దినోత్సవాన్ని పురస్కరించుని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అనిత బాలికల దినోత్సవంపై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయ కార్యదర్శులతో డీడీఓ సమావేశం

మండవల్లి: మండవల్లి ఎంపీడీఓ కార్యాలయంలో డివిజినల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ రమణ మండలంలోని సచివాలయ కార్యదర్శులతో వివిధ అంశాలపై మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలపై చర్చించారు. ఎంపీపీ రాము , ఎంపీడీఓ పి.మల్లీశ్వరి, ఇన్‌చార్జి విస్తరణాధికారి ఎస్‌వీ రాధిక, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జే.శ్రీనివాస్ పాల్గొన్నారు.

సారా విక్రయిస్తున్న మహిళ అరెస్ట్

కైకలూరు: సారా విక్రయిస్తున్న మహిళను అరెస్టు చేసి, రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించామని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో(సెబ్) సీఐ ఎస్.రాంబాబు మంగళవారం చెప్పారు. వడ్లకూటితిప్ప గ్రామానికి చెందిన ముంగర కల్యాణి(56) అనే మహిళ 5 లీటర్ల నాటు సారా విక్రయిస్తూ పట్టుబడిందన్నారు. దాడిలో ఎస్ఐ ఎండీ జైనులాబ్దిన్ తదితరులు పాల్గొన్నారు.

11న జాతీయ లోక్ అదాలత్

కైకలూరు: దేశ వ్యాప్తంగా ఫిబ్రవరి 11న జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా కైకలూరు కోర్టు ఆవరణలో జరిగే అదాలత్‌లో కక్షిదారులు కేసులను రాజీ పద్ధతిలో పరిష్కరించుకోవాలని కైకలూరు సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.షణ్ముఖరావు మంగళవారం చెప్పారు. కైకలూరు, సీనియర్, జూనియర్ సివిల్ కోర్టుల పరిధిలోని రాజీపడదగిన కేసులను పరిష్కరిస్తామన్నారు.

పంట నమోదు ప్రక్రియ పూర్తిచేయాలి

ముదినేపల్లిరూరల్: మండలంలో రబీ సీజన్‌కు సంబంధించి పంట నమోదు ప్రక్రియను సత్వరమే పూర్తి చేయాలని మండవల్లి సబ్ డివిజన్ ఏడీఏ జి.వెంకటమణి సూచించారు. మినుము పైరుపై తెగుళ్ళు, వాటి నివారణ గురించి మంగళవారం స్థానిక వ్యవసాయాధికార కార్యాలయంలో వీఏఏలను అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలు రైతులకు నేరుగా వర్తింపజేసేందుకు పంట నమోదు ప్రక్రియ తప్పనిసరి చేయాలన్నారు. మండల వ్యవసాయాధికారి బి.వేణుమాధవ్ మాట్లాడుతూ.. వీఏఏలు పంట పొలాలను తరచూ పరిశీలిస్తూ పైరుకు సోకుతున్న తెగుళ్లు, పురుగులను గుర్తించి సకాలంలో రైతులకు తగిన సూచనలు ఇవ్వాలన్నారు.

ఇన్‌చార్జి పీఆర్ ఏఈగా ఫణివెంకట్

మండవల్లి: మండల ఇన్‌చార్జి పీఆర్ ఏఈగా పూజిత్ ఫణివెంకట్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక పీఐయూ సబ్ డివిజన్ ఏఈగా విధులు నిర్వహిస్తున్న ఆయన ఇన్‌చార్జి పీఆర్ ఏఈఈగా బాధ్యతలు తీసుకున్నారు. ఇప్పటి వరకు ఇక్కడ పని చేసిన శ్రీనివాస్ కలిదిండి పీఆర్‌ఏఈగా బదిలీపై వెళ్లారు.

